అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 22 జనవరి 2025 పేజీలు : 04

పాత్రికేయుల కోసం ప్రాణాలైనా ఇస్తా

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

హిందూపురం జనవరి 21 ప్రభాతవార్త

హిందూపురానికి నిధులు, పరిశ్రమలు తీసుకువస్తా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో బాలకృష్ణ అహర్నిశలు విధుల్లో శ్రమిస్తున్న పాత్రికేయుల కోసం అవసరమైతే తన ప్రాణాలైనా ఒడ్డుతానని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆధునికరించిన ప్రెస్ క్లబ్ ను మంగళవారం బాలయ్య లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ కు పాత్రికేయులు ఘన స్వాగతం పలికారు. ఆవరణలో బాలయ్య మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ హిందూపురంలో దశాబ్దాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న పాత్రికేయుల సమస్యను అతి త్వరలో పరిష్కరించి పట్టాలు ఇస్తామని, ఇప్పటికే కలెక్టర్ తో కూడా మాట్లాడామన్నారు. ప్రెస్ క్లబ్ మోడల్ గా అభివృద్ధి పరచడం పై ఎమ్మెల్యే అభినందించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సమస్య తెలుసుకోవాలంటే పాత్రికేయుల ద్వారానే సాధ్యమని, అందుకే తాను హిందూపురం పర్యటనకు ఎప్పుడు వచ్చినా ప్రెస్ క్లబ్ కి వచ్చి విలేకరులతో మాట్లాడతానన్నారు. తదుపరి హిందూపురం అభివృద్ధి అంశంపై బాలయ్య ప్రసంగించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు, పరిశ్రమలను కూడా తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు. సీఎంతో

మిగతా 4లో...

సన్మానిస్తున్న ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, ప్రకాష్

నేడు జెవిఎస్ సంతాప సభ

హిందూపురం జనవరి 21 ప్రభాతవార్త

దివంగత తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జెఇ వెంకటస్వామి సంతాప సభ కార్యక్రమాన్ని స్థానిక శ్రీ కంచి కామాక్షి కళ్యాణమండపంలో బుధవారం ఏర్పాటు చేశారు. జేవిఎస్ సన్నిహితులు, సాధు చెట్టి కులస్తుల నేతృతంలో సభను మధ్యాహ్నం 12 గంటలకు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

నేర రహిత ఆంధ్రప్రదేశ్ గా మారుస్తాం

- సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు - నేరాల నియంత్రణలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది కృషి భేష్

- సైబర్, ఆర్థిక నేరాలు, రోడ్డు ప్రమాదాలు తగ్గాయి - మీడియా సమావేశంలో ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి ద్వారక తిరుమల రావు

శ్రీ సత్యసాయి జిల్లా, జనవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చడానికి శాయశక్తుల కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో డిజిపి మీడియాతో మాట్లాడారు. ఇటీవల జిల్లా పోలీసు అధికారులు విడుదల చేసిన శాంతిభద్రతలు.. నేర నివేదిక 2024 ప్రకారం జిల్లాలో అన్ని రకాల నేరాలు దాదాపు తగ్గాయన్నారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ళ ఆట కట్టించడంతో పాటు ఆర్థిక నేరాల నియంత్రణలో జిల్లా పోలీసు అధికారుల కృషి ప్రశంసనీయమన్నారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా చాలావరకు తగ్గిందన్నారు. సైబర్ నేరాలపై రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఫలితంగా బాధితులు సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి ముందుకు వస్తుండడం అభినందనీయమన్నారు. ప్రతిరోజూ కోట్లాది రూపాయలు సైబర్ నేరగాళ్లపాలు అవుతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆన్లైన్ బ్యాంకింగ్ కార్యకలాపాలు విస్తృతంగా పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరాల సంఖ్య కూడా పెరుగు తుందన్నారు. ప్రధానంగా పాస్ పోర్టు, ఆధార్ నంబర్లు వంటి వాటి విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. ఓటిపి చెప్పమని ఫోన్ వస్తే.. అసలు స్పందించవద్దని డీజీపీ తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక వీడియోలు, ఆడియోల రూపంలోనూ, విద్యాసంస్థల్లో, ప్రత్యేక సదస్సులు, ర్యాలీల ద్వారా అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్ల, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకపోవడం వల్ల, రాంగ్ డైరెక్షన్, అధిక వేగం తదితర కారణాలవల్ల ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా మైనర్లు లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం అంటే... లైసెన్స్ లేని తుపాకీతో విచక్షణ రహితంగా కాల్పులు జరపడమేనని డీజీపీ అభిప్రాయపడ్డారు. ప్రధానంగా గంజాయి అక్రమ రవాణా కూడా రాష్ట్రంలో బాగా తగ్గుముఖం పట్టిందన్నారు. ప్రస్తుతం కేవలం 100 ఎకరాల్లో మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా గంజాయి సాగు ఉందన్నారు. సీజన్లో పూర్తిగా గంజాయి తోటలను తొలగించామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక గంజాయి సాగు, అక్రమ రవాణాను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. హోం మంత్రితోపాటు, ఎక్సైజ్, హెచ్ ఆర్ డి, హెల్త్, ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ల ఆధ్వర్యంలో నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పడిందని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈ మేరకు ప్రత్యేక ప్రణాళికను అవలంభిస్తున్నామన్నారు.

మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి భారీ ఏర్పాట్లు

- వేలాదిగా తరలిరానున్న జనం - ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే సునీత, పరిటాల శ్రీరామ్‌లు

రామగిరి, జనవరి 21 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. పరిటాల రవి మరణజంచి 20 ఏళ్లు గడిచిన నేపథ్యంలో, ఈ సారి వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అనంతపురం జిల్లాతోపాటు వివిధ ప్రాంతాల నుంచి భారీగా పరిటాల అభిమానులు, టిడిపి కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవీంద్ర సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఘాట్ వద్ద అలంకరణలు జరుగుతున్నాయి. మరోవైపు వేలాది మందికి జరిగే అన్నదానం సంబంధించి ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు

- అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

- దేవప్రసాద్ ఇంటిని లైబ్రేరీగా మారుస్తామన్న మచ్చా రామలింగారెడ్డి

- దేవ ప్రసాద్‌కు ఘనంగా జర్నలిస్టుల నివాళులు

మీడియా రంగంలో జెమిని ప్రసాద్ సేవలు మరువలేం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో

మీడియా రంగంలో జెమిని ప్రసాద్ సేవలు మరువలేనివని మీడియా రంగంలో తొలితరం జర్నలిస్టును కోల్పోవడం బాధాకరమని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభిప్రాయ పడ్డారు. సీనియర్ జర్నలిస్టు నందిని దేవ ప్రసాద్ ఇటీవల మరణించగా మంగళవారం వివిధ జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టులు సంయుక్తంగా అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో సంతాప సభను నిర్వహించారు. ఈ సంతాప సభకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై దేవ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలుల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, టిడిపి నాయకుడు రాయల్ మురళీ, అనంతపురం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మాణిక్యాల రావు, ఆలంబన జనార్ధన్, త్రీ టౌన్ సిఐ శాంతిలాల్‌లు పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టులు తలారి రామాంజి నేయులు, ఆజాద్, మచ్చారామలింగారెడ్డి, రేపటి రామాంజినేయులు, ఏఎన్ ఎల్ రామకృష్ణ, కెపి.కుమార్, మార్కాండేయులు, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్ చార్జ్ భాస్కర్‌రెడ్డి, ఆర్‌టివి ఇన్‌చార్జ్ నాయుడు, ఇతర సీనియర్ జర్నలిస్టులు దాను, చంద్రశేఖర్, జంబుల రమేష్‌రెడ్డి, సుధాకర్, డానియల్, కృష్ణ, శివయ్య, మల్లేష్, ప్రవుల్ల చంద్ర తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి జర్నలిస్టులు ఎక్కువ సంఖ్యలో

మిగతా 3లో...

పుట్టపర్తిలో రాష్ట్ర డిఐజి ద్వారక తిరుమలరావుకు ఘన స్వాగతం

రాష్ట్ర డిఐజికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో

సత్యసాయి జిల్లా పర్యటనలో భాగంగా పుట్టపర్తికి చేరుకున్న ఏపి డిజిపి ద్వారకా తిరుమలరావుకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, డిఐజి షిమోషి, ఎస్పీ రత్న లుపుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. ప్రశాంతి నిలయంలో సత్యసాయి బాబా మహా సమాధిని దర్శించుకున్న డిజిపి ద్వారకా తిరుమలరావు, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, డిఐజి, ఎస్పీ, జిల్లా పోలీసు అధికారులు, టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి తదితరులు పాల్గొన్నారు.

అర్హుల గుర్తింపులో పక్షపాతం వద్దు

- అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి - అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయండి

- ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి సవిత

- గోరంట్ల మండలంలోని అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాలపై చర్చ నిర్వహించిన మంత్రి

- కొన్ని శాఖల పనితీరుపై మంత్రి అసహనం..నెక్స్ట్ రివ్యూ మీటింగ్‌కు ఫలితాలు మారాలి

గోరంట్ల, జనవరి 21 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వంలో ప్రజల అంచనాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని మంత్రి సవిత అన్నారు. ప్రభుత్వం పథకాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని గోరంట్ల మండలంలోని కెఎన్‌బి కన్వెన్షన్ హాల్‌లో మండల ప్రభుత్వ అధికారులతో మంగళవారం రాష్ట్రన బిసి సంక్షేమ, జౌళిశాఖామంత్రి సవిత సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అన్ని శాఖల అధికారులతో రివ్యూ నిర్వహిస్తూ ముఖ్యంగా ప్రజలకు తాగునీరు. రైతులకు సాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. మండలానికి సంబంధించి ఎలాంటి సమస్యలు వుండకూడదని, డ్రైనేజి కాలువలు, వాటర్ ట్యాంకులు ఎప్పటిప్పుడు శుభ్రం చేస్తూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో వుండాలన్నారు. ప్రజల సమస్యల కోసమే అధికారులు వున్నారని అధికారులే సమస్యగా మారితే ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో వుండాలని వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలని ఆదేశించారు. గ్రామాల్లో మంచినీరు. విద్యుత్, శానిటేషన్ విషయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు నిత్యం పర్యవేక్షించాలని ప్రతి లబ్దిదారునికి రేషన్ అందాలని, రేషన్ ఇవ్వలేదని అనే ఇక్క ఫిర్యాదు కూడా రాకూడదన్నారు. ముఖ్యంగా గోరంట్ల మండలంలో వేసవి కాలాన్ని దృష్టిలో వుంచుకుని తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఇప్పటికే ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలతో కార్యాలయానికి వచ్చే ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాన్నారు. సచివాలయం ఉద్యోగులు విధుల పట్ల ప్రజల సమస్యల పట్ల అలసత్వం వహిస్తే సహించేదిలేదన్నారు. అయితే శాఖల పనితీరుల వివరణలు భాగంగా కొన్ని శాఖల అధికారుల తీరు బాగోలేదని పార్టీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకరావడంతో ఆమె స్పందిస్తూ తరువాత చేపట్టబోయే రివ్యూ మీటింగ్‌కు ఇలాంటి ఫిర్యాదులు రాకూడదని ఫలితాలు మెరుగుపడాలని అధికారులను మంత్రి సుతిమెత్తగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో పాటు మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథరెడ్డి, బాలకృష్ణచౌదరి, నరేష్, పచ్చ అశోక్, సుధాకర్‌రెడ్డి, ఉత్తమరెడ్డి, కన్నారెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు, ఉమర్‌ఖాన్, సర్పంచు నరసింహమూర్తి, తిరుపాల్, రాగిమేకలపల్లి గంగాధర్‌రెడ్డి, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, శ్రీనివాస్‌నాయక్, బ్రహ్మచారి, పాలసముద్రం మూర్తి, నరేంద్రరాయల్, వాల్మీకి సోమశేఖర్, బొబ్బిలి రామ్మోహన్, మండల అధికారులు, గ్రామ సచివాలయం అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి

బిజెపి జిల్లా అధ్యక్షునిగా కొనకొండ్ల రాజేష్ నియామకం: అభినందించిన నేతలు

అనంతపురం సిటీ, జనవరి 21 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షునిగా కొనకొండ్ల రాజేష్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా బిజెపి కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రజక కార్పోరేషన్ చైర్మన్, జిల్లా ఎన్నికల పరిశీలకురాలు సావిత్రి, మాజీ ఎమ్మెల్యే మిట్టపల్లి పార్థసారథిలు సమక్షంలో కొనకొండ్ల రాజేష్‌ను ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేశారు. గత ఐదేళ్లుగా పార్టీ పటిష్టత కోసం కొనకొండ్ల రాజేష్ చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచి జిల్లా అధ్యక్షునిగా నియమించిన పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు సందిరెడ్డి శ్రీనివాసులు, చిరంజీవిరెడ్డి, రత్నమయ్య, ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఫనిత కుమార్, దేవిరెడ్డి లక్ష్మిదేవి, కిరణ్‌గౌడ్, ఆదిలక్ష్మి, జగన్‌మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు అశోక్‌రెడ్డి, విశ్వనాథ్, ఆదినారాయణ, నేతలు పాల్గొన్నారు.

కొనకొండ్ల రాజేష్‌ను సన్మానిస్తున్న నేతలు

రహదారి భద్రత అందరి బాధ్యత

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలకృష్ణ

హిందూపురం టౌన్ జనవరి 21 ప్రభాతవార్త

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలకృష్ణ

ప్రతి ఒక్కరూ బాధ్యతగా రహదారి భద్రతను పాటించాలని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళవారం హిందూపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి ర్యాలీ ప్రారంభించారు ఈ ర్యాలీలో ఎమ్మెల్యే బాలకృష్ణ పాల్గొని వాహనం నడిపారు అనంతరం ఎమ్మెల్యే బాలకృష్ణ జిల్లా రవాణా శాఖ అధికారి కరుణాసాగర్ రెడ్డిలు మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు. మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమన్నారు. వాహనదారులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణించరాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు జయశ్రీ, ఉదయ్, సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్ కంపెనీ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కోరిన ఎంపీ పార్థసారథి

పెనుకొండ జనవరి 21 ప్రభాతవార్త

బెల్ చైర్మన్ విక్రమన్ తో భేటీ అయిన హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి

హిందూపురం పార్లమెంట్ పరిధిలో గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద నిర్మింపబడుతున్న భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి బిల్ కంపెనీ చైర్మన్, హ్యూమన్ రీసెర్చ్ డైరెక్టర్ విక్రమ్ ను కోరారు. మంగళవారం బెంగళూరులో ని ఆయన ప్రధాన కార్యాలయంలోఇరువురు బేటి అయ్యారు. భేటీలో కంపెనీపై పలు అంశాలు చర్చించారు. హిందూపురం పార్లమెంట్ పరిధిలోబెల్ కంపెనీ సి ఎస్ఆర్ నిధులతో చేయవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారితో చర్చించారు. పలుఅంశాలపై ఆయన కూడా సానుకూలంగా స్పందించి ,ఏప్రిల్ నెల నుంచి పార్లమెంట్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు, అలాగే 2014లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు , కేంద్ర,రక్షణ శాఖ మంత్రి మనోహర్ పార్రికర్ ఆధ్వర్యంలో భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి శంకుస్థాపన చేయడం జరిగింది, ప్రస్తుతం కంపెనీ నిర్మాణంలో జరుగుతున్న అభివృద్ధి, మరియు కంపెనీ విస్తరణ,పనుల గురించి చర్చించారు. ఏప్రిల్ నుంచి కంపెనీ,అందుబాటులోకి రానుండగా దీనివల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా 2000 మందికి ఉపాధి అవకాశాలు లభించునున్నాయి అని వారివురుతెలిపారు. సానుకూలంగా స్పందించిన కంపెనీ చైర్మన్ కు పార్లమెంట్ సభ్యులు పార్థసారథి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎరువుల యాజమాన్య పద్ధతితో అధిక దిగుబడులు సాధ్యం - ఏఒ

రైతులకు సూచనలు ఇస్తున్న ఏఒ

లేపాక్షి, జనవరి 21 ప్రభాతవార్త

ఎరువుల యాజమాన్య పద్ధతిని వినియోగించి అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి శ్రీలత పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మద్దిపిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఒ శ్రీలత మాట్లాడుతూ వివిధ పంటలకు ఎరువులను ఏ విధంగా వేసి అధిక దిగుబడులు సాధించాలో తెలియచేశారు. పంటలను ఆశించే తెగుళ్లను రైతులకు వివరించారు. రాగిపంట, సాగుపై మెలకువలను తెలియచేశారు. ప్రభుత్వం రాగి పంట క్వింటాలుకు 4290 రూపాయలు మద్దతు ధర ప్రకటించిందని ఏఒ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి మహేష్, సిరికల్చర్ అధికారి సహదేవుడు, రైతు కేంద్రాల సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల ను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ జనవరి 21 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మడకశిర నియోజకవర్గ పరిధిలో 16 మంది లబ్దిదారులకు 19 లక్షల విలువగల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి లు మాట్లాడుతూ:ఆరోగ్యశ్రీ పథకంలోనికి రాని రోగులకు తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లబ్దిదారులకు సహాయం అందుతుందని అన్నారు. అంతే కాకుండా అనేక రోగాలకు ఆపరేషన్లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. పేదవారి ఆరోగ్యానికి, జీవితాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుదని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు . విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి ఆర్థిక బోరాసా కల్పిస్తున్నారని తెలిపారు. రోగాలకు సీఎంఆర్ఎఫ్ నుండి సహాయమందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఖి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , టిటిడి బోర్డు మెంబర్ ఖిఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. ఐదు మండలాల కన్వీనర్లు . సర్పంచులు . కౌన్సిలర్లు . నాయకులు. కార్యకర్తలు. లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు ,

ప్రారంభానికి సిద్ధమైన శివరం విద్యుత్ సబ్ స్టేషన్

అమరాపురం జనవరి 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని శివరం గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించి ఈ ప్రాంత రైతుల లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని ప్రజాప్రతినిధులను, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను ఈ ప్రాంత రైతులు కోరుచున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి దాదాపు 5 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసింది. సబ్ స్టేషన్ నిర్మాణ పనులు కూడా పూర్తి అయినాయి. ఈ సబ్ స్టేషన్ క్రింద దాదాపు 1500 మంది రైతుల వ్యవసాయ బోర్ల కలెక్షన్లతోపాటు గ్రామాలకు సంబంధించిన గృహ వినియోగదారుల విద్యుత్ సర్వీసులు 2000దాకా ఉన్నట్లు సమాచారం. గత రెండు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోని రైతులు విద్యుత్తు లో వోల్టేజ్ సమస్య కారణంగా సప్లై సక్రమంగా అందకపోవడంతో రైతుల వ్యవసాయ బోర్ల మోటర్లు కాలిపోతూ నానా ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొంటున్నారు.ఈ ప్రాంత రైతుల ఇబ్బందులను గమనించి సత్వరమే విద్యుత్ ఉన్నతాధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రారంభానికి సిద్ధమైన33/11 కె.వి సబ్ స్టేషన్ను ప్రారంభించి ఆదుకోవాలని రైతులు కోరుచున్నారు.

24న ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన

పోస్టర్ లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత.

కనగానపల్లి జనవరి 21 ప్రభాతవార్త

స్వర్గీయ పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి సందర్భంగా తూముచెర్ల గ్రామంలో ఈనెల 24 శుక్రవారం రాత్రి 9 గంటలకు ఆణిముత్యములు అను గొప్ప ఉచిత నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఈ డ్రామాకు సంబంధించిన కరపత్రములను రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత చేతుల మీదుగా విడుదల చేసినట్లు మండల కన్వీనర్ యాతం పోతులయ్య తెలిపారు. పౌరాణిక నాటకాలను, కళాకారులను ప్రోత్సహిస్తున్న టిడిపి మండల కన్వీనర్ యాతం పోతలయ్యను ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

క్యాడర్‌ను కాపాడుతాం..“పచ్చ”ని బెదిరింపులకు లొంగం..!!

-సూపర్ సిక్స్ పథకాల మోసాలపై 8 నెలలకే ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది -పల్లె నుండి పట్నం దాకా..పార్టీ పటిష్టతకై పటిష్ట కార్యక్రమం

-గోరంట్ల మండలం పులేరులో మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్‌కు బ్రహ్మరథం

-పంచాయతీ కన్వీనర్‌గా రాణా ప్రతాప్‌సింగ్, కో కన్వీనర్‌గా రామచంద్రారెడ్డితో పాటు పూర్తిస్థాయి కమిటీల ఎన్నిక ఏకగ్రీవం

నూతన కమిటీ అధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల, జనవరి 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేక చేతులెత్తేస్తోందని విఫలమైన ప్రభుత్వ పాలనను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీదే హవా అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ జోష్యం చెప్పారు. గోరంట్ల మండలం పులేరు పంచాయతీ కేంద్రంలో పంచాయతీ స్థాయి కమిటీల ఎంపిక కార్యక్రమాలకు మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్‌గా ఎన్నికైన రాణా ప్రతాప్‌సింగ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఉషశ్రీచరణ్‌కు ఘనస్వాగతం పలుకుతూ డప్పు వాయిద్యాలతో బాణసంచాతో గజమాలలు వేస్తూ మహిళలు హారతులు పడుతూ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలకు మండల వ్యాప్తంగా పెద్దఎత్తున పార్టీ శ్రేణులు వందలాదిగా తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందడంలేదని ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పారీన బలోపేతంకు జిల్లా వ్యాప్తంగా నూతన గ్రామ, వార్డుస్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఇలా ఏర్పాటు చేయుటకు ముఖ్య ఉద్దేశ్యం గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికల్లో వైసిపిని భారీ మెజార్టీతో గెలిపించుని మళ్లీ సిఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వానికి ఛాలెంజ్ చేస్తున్నామని వైసిపికి పూర్వవైభవం రాబోతోందని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి జెండా ఎగురవేస్తామన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్నా ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రజల నుండి తిరుగుబాటు మొదలైందన్నారు. పల్లె నుండి పట్నం దాకా పార్టీని పటిష్ట పరచాలన్న లక్ష్యంగా పంచాయతీల కమిటీలు వేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జనాన్ని గాలికి వదిలేసి నాయకుల మధ్య సమన్వయం లేక గ్రూపులుగా విడిపోయి వాళ్లకు వాళ్లు కొట్టుకునే పరిస్థితి దారితీసిందని ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని ఆమె డిమాండ్ చేశారు. రైతులు ప్రస్తుతం ఖరీఫ్ సాగులో పండించుకున్న కందులను కొనుగోలు చేయమంటే మేము ఇలాంటివి పట్టించుకోమని కేవలం రాష్ట్రంలో రెడ్ బుక్ మాత్రమే అమలు చేస్తామనే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అనంతరం నూతన కమిటీల్లో నియమితులైన వారిని జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్ జిల్లా అధికారప్రతినిధి మేదర శంకర, పులేరు సురేష్‌రెడ్డి, మండల జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్, సర్పంచులు గంగప్ప, అశ్వర్థరెడ్డి, వాసునాయక్, బూదిలి ఆంజనేయులు, ఓబుల్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు రఘురామిరెడ్డి, బయపురెడ్డి, గంగపల రమణారెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఫకృద్దీన్, పోతుల రామకృష్ణారెడ్డి, బాబావలి, జొన్న ఆంజనేయులు, పులేరు ఉపసర్పంచు శ్రీనివాసులు, కొత్తబయన్నపల్లి ఈశ్వర, మాజీ ఎంపిటిసి గంగిరెడ్డి, మాజీ సర్పంచు పెయ్యాల శివారెడ్డి, హరినాథ్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, సంపత్‌కుమార్, గుంతపల్లి అశోక్‌రెడ్డి, కాలనీ శ్రీనివాసులు, కమ్మవారిపల్లి అరుణ్‌రెడ్డి, బూదిలి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పులేరు పంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ

పంచాయతీ అధ్యక్షులుగా ప్రతాప్‌సింగ్, ఉపాధ్యక్షులుగా రామచంద్రారెడ్డి, మహిళా అధ్యక్షురాలిగా మహబూబ్‌జాన్, రైతు విభాగం అధ్యక్షులు బి.భాస్కర్‌రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులుగా బి.లక్ష్మినారాయణరెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులుగా బి.నాగప్ప, బిసి సెల్ అధ్యక్షులుగా బాలకృష్ణ, వెంకటేష్, మైనార్టీ అధ్యక్షులు పి.బాష, మైనార్టీ ఉపాధ్యక్షులు డి.బాబు, సోషల్ మీడియా అధ్యక్షులు ఎ.రమేష్, ఎస్.బాబాజాన్, యువజన విభాగం అధ్యక్షులు ఎన్.గంగాద్రి, గణేష్, విద్యార్థి విభాగం అధ్యక్షులు డి.మఫీజ్, విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు డి.బాబాజాన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉపసర్పంచు శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు ఆంజనేయులు, రామాంజనేయులు, బెల్లం నారాయణ, ఆంజనేయులు, వెంకటేష్, ఎన్,సునీల్, పి,అర్షాద్, మహేష్, డి.కాశీంసాబ్, బి.వెంకటేష్, మురళిమోహన్, ఎస్.వెంకటేష్, గణేష్ ఎంపికయ్యారు.

డిపోను సందర్శించిన డిజిపి

ఉద్యోగస్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న డిజిపి

పుట్టపర్తి టౌన్ జనవరి 21 ప్రభాతవార్త

రాష్ట్ర డిజిపి మరియు ఏపీఎస్ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు పుట్టపర్తి ఆర్టీసీ డిపోను సందర్శించారు. జిల్లా రవాణా శాఖ అధికారి మధుసూదన్ పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎండి ద్వారకా తిరుమల రావు ఉద్యోగస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగ ఉద్యోగులకు ఇవ్వవలసిన ళిశిళీ 17, బకాయిలు నెలాఖరులోపు చెల్లిస్తామని తెలిపారు. ఉద్యోగస్తులకు కార్పొరేట్ శాలరీ ప్యాకేజీ కింద సహజ మరణానికి ఐదు లక్షలు మరియు ప్రమాదంలో చనిపోతే 85 లక్షలు అదనంగా 10 లక్షలు మొత్తం ఒక కోటి 5 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ చరిత్రలోనే అత్యధికంగా 20.01.2025 తేదీన 23 కోట్ల 71 వేల రూపాయలు ఆదాయం ఆర్జించడం జరిగిందని ఖర్చులు తగ్గించుకొని టికెట్ రెవెన్యూ మరియు నాన్ టికెట్ రెవెన్యూ మరియు కమర్షియల్ రెవెన్యూ లను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా డిపోలో మొక్కలు నాటి ఉద్యోగస్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అనంతపూర్ రేంజ్ డిఐజి శ్రీమతి డాక్టర్ షేముషి, జిల్లా ఎస్పీ వీ రత్న, పోలీసు మరియు ఆర్టీసీ అధికారులు, పాల్గొన్నారు.

సీట్ బెల్టు, హెల్మెట్‌తోనే వాహనదారుడు సురక్షితం

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్ జనవరి 21 ప్రభాతవార్త

ప్రతి వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ లేదా సీటు బెల్టుతో ధరించి వాహనాలను నడపాలని గ్రామీణ ఎస్ ఐ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని మంగళ వారం తమ సిబ్బందితో కలిసి గొట్లూరు గ్రామ ప్రజలకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం గొట్లూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులచే పట్టణములో మానవహారాన్ని ర్యాలీ గా నిర్వహించారు. ప్రమ్మాద జరుగు ఘటనలపై ఎస్ ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలు, డ్రైవింగ్ పై పూర్తి అవగాహన లేకపోవడం వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లలను (మైనారిటీ) వాహనాలు ఇచ్చి నడిపించినచో వారి తల్లిదండ్రులకు జరిమానా విధిస్తూ కేసులు కూడా నమోదు చేస్తామని ఆయన తెలిపారు. కావున ప్రతి వాహనదారుడు నియమ నిబంధనలు పాటించి ప్రమాద రహిత ప్రయాణం చేయాలని గ్రామీణ ఎస్ ఐ శ్రీనివాసులు తెలిపారు.

కుష్టు,క్షయ, హెచ్ఎంపివి వ్యాధులపై అవగాహన

కుష్టు,క్షయ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సత్యసాయి జిల్లా వైద్యము జనవరి 21 ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి పరిదిలోని పెడపల్లి, సుబ్బరాయునిపల్లి నందు జరుగు కుష్టు వ్యాధి సర్వేను మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టీబీ ఆఫీసర్ డాక్టర్ తిప్పయ్య ఆకస్మిక తనఖీ నిర్వహించారు. అలాగే ఆశా కార్యకర్తలు ఇంటింటికి సర్వే కొరకు వెళ్ళినపుడు ఏవిధముగా లెప్రసి వ్యాధి గురించి అవగాహన కల్పించి పరీక్షిస్తున్నారని విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, కుష్ఠు వ్యాధి సోకిన ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలని తెలిపారు. జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు 14 రోజుల పాటు ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. సర్వేలో కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని,వ్యక్తి గత శుభ్రత పాటించి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది అని తెలియపరిచారు. ఈకార్యక్రమంలో సామజిక ఆరోగ్య అధికారి నగేష్, సూపర్ వైజర్ చంద్రకళ, టీ.బి సూపర్ వైజర్ అబీధ్ బాషా, ఎం ఎల్ హెచ్ పి సత్యమ్మ , ఆరోగ్య కార్యకర్త సుష్మిత , ఆశా కార్యకర్తలు పద్మావతి, శ్రీదేవి పాల్గొన్నారు.

వేరుశనగలో పాగాకు లద్దే పురుగు నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ రామసుబ్బయ్య

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు

తాడిమర్రి జనవరి 21 (ప్రభాతవార్త)

రైతులు తమ పంట పొలాల్లో సాగు చేస్తున్న వేరుశనగ పంటను పొగాకు లద్దే పురుగు మరియు మొదలు కుళ్ళు తెగులు వ్యాపించే ప్రమాదం ఉందని వాటిని నివారించేందుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ మరియు శాస్త్రవేత్త రామసుబ్బయ్య రైతులకు సూచించారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పిన్నదరి మరియు మరువపల్లి గ్రామాలలో వేరుశనగ పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పొగాకు లద్దె పురుగు మరియు మొదలు కుళ్ళు తెగులు వ్యాప్తికి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, ధర్మవరం శ్రీ కృష్ణయ్య మండల వ్యవసాయాధికారి రమాదేవి, రైతు సేవా కేంద్రం సిబ్బంది నాగేంద్ర, నిజాముద్దిన్, పిన్నదరి మరియు మరవపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బి,ఎస్ బ్రదర్స్

హిందూపురం టౌన్ జనవరి 21 ప్రభాతవార్త

హిందూపురం పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమం ప్రారంభం సందర్భంగా బి,ఎస్,టి పెట్రోల్ బంక్ సమీపంలో హిందూపురం మున్సిపల్ మాజీ చైర్మన్ విద్యా సాగర్, బి ఎస్ విశ్వ నాథులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి ఘనంగా సన్మా నించారు

ఎమ్మెల్యే బాలకృష్ణ సన్మానిస్తున్న విద్యాసాగర్, విశ్వనాథులు.

←

రైతులకు సాగు పట్టాలు ఇచ్చిన చరిత్ర పల్లెకే దక్కుతుంది

గ్రంథాలయం ప్రారంభిస్తున్న దృశ్యం

బుక్కపట్నం జనవరి 21 ప్రభాతవార్త

గిరిజనుల అభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలంలోని నార్సింపల్లి తండాలో మారెమ్మ దేవాలయం వద్ద నూతన బోరు తోపాటు గ్రామంలో ప్రజల విరాళంతో నిర్మించిన గ్రంథాల యాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుసేన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ నార్సింపల్లి,నార్సింపల్లి తండా ప్రజలంటే పల్లె కుటుంబానికి ఎనలేని అభిమానం అన్నారు. 2014 నుంచి 2019 లో అప్పటి మంత్రిగా పనిచేసిన మా మావయ్య పల్లె రఘునాథ్ రెడ్డి 50 ఏళ్లుగా సాగుచేసుకొంటూ పట్టాలు లేని నార్సింపల్లి తాండలో ఉన్న సుమారు 251 మంది గిరిజన రైతులకు శాశ్వత సాగు పట్టాలు అందించిన చరిత్ర పల్లె కుటుంబానికి దక్కుతుం దన్నారు. ఇంకా సాగులో ఉండీ పట్టాలు లేని గిరిజన గ్రామాల రైతులకు శాశ్వత సాగు పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. అంతకు ముందు మారెమ్మ దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు. అక్కడే నూతన బోరు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నార్సింపల్లి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆంజనేయ ప్రసాద్,బాలాజీ నాయక్ ,మోహన్ నాయక్ ,సర్పంచ్ కృష్ణబాయి, ఏంఈఓలు గోపాల్ నాయక్, సుధాకర్ నాయక్ ,వెంకటరమణ నాయక్,జమునా బాయి పాల్గొన్నారు

ఉచిత కంటి వైద్య శిబిరం

కరపత్రాలను విడుదల చేస్తున్న యువర్స్ ఫౌండేషన్ సభ్యులు

ధర్మవరం రూరల్ జనవరి 21 ప్రభాతవార్త

యువర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతి క్లినిక్ నందు అధ్యక్షులు శీలా నాగేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత ఐవీలి కంటి వైద్య శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజీ సర్కిల్ నందు గల ప్రభుత్వ పాఠశాల యందు వచ్చే నెల 2వ తారీఖున యువర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఐవీలి కంటి వైద్య శిబిరాన్ని ఉదయం 8 గంటల నుండి. మధ్యాహ్నం 12 గంటల వరకు నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు బెంగళూరు బెస్ట్ లయన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి యువర్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ వైద్య శిబిరంలో వైద్యుల చే కంటి శుక్లములు ఉన్నవారికి ఉచిత ఐవీలి ఆపరేషన్లు చేయబడునని వారు తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి దాతలు గా కీర్తిశేషులు కాచర్ల హనుమంతు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వ్యవహరించనున్నారు. గ్రామీణ పట్టణ పేద ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని యువర్ ఫౌండేషన్ వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శీలా నాగేంద్ర తో పాటు జయరాం, వంకదారు మోహన్, క్యాంపు చైర్మన్ పోలా ప్రభాకర్, రాధాకృష్ణ, గర్రె రమేష్ బాబు, డాక్టర్ బి వి సుబ్బారావు, వైకె శ్రీ నివాసులు, చాంద్ భాషా , బండి నాగేంద్

క్రిస్టియన్లపై కూటమి ప్రభుత్వం చిన్న చూపు

- వైసీపీ పథకాలను కొనసాగించండి - వైసీపీ క్రిస్టియన్ విభాగం జిల్లా అధ్యక్షులు వైపి.బాబు

అనంతపురం సిటీ, జనవరి 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి క్రిస్టియన్లను చిన్న చూపు చూస్తూ ఏ ఒక్క పథకం అమలు చేయడం లేదని, వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు వైపి.బాబు విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 8 నెలలు గడుస్తున్నా ఒక్క పథకాన్ని కూడా అందించడం లేదన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉన్న సమయంలో క్రిస్టియన్లకు పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. ఫాస్టర్లకు గౌరవ వేతనం అందించడం, జరూసలేం యాత్రకు నిధులు అందించడం తోపాటు వివాహాలకు ఆర్థిక సాయాన్ని అందించడం, విదేశీ విద్యలాంటి పథకాలను వైసీపీ ప్రభుత్వంలో క్రిస్టియన్లకు అందేవన్నారు. అయితే కూటమిలోని నేతలు క్రిస్టియన్లకు క్రిస్మస్ క్రిస్మస్ నెలలోనే గౌరవ వేతనం 8 నెలలకు సంబంధించి రూ.40వేలు పాస్టర్ల అకౌంట్లలో జమా చేస్తామని ప్రగల్భాలు పలికి 8 నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా అందించలేదని విమర్శించారు. అంతేకాకుండా పార్టీలకు అతీతంగా పాస్టర్లకు వైసీపీ ప్రభుత్వంలో గౌరవ వేతనం అందిస్తే నేడు పార్టీలో ఉన్నవారికి మాత్రమే అందిస్తామంటూ మాట్లాడుతుం డటం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వంలో అమలు అయిన పథకాలన్నీ క్రిస్టియన్ మైనార్టీలకు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బిషప్‌వా సు అనిల్ కాంత్, ఫాస్టర్లు అబ్రహ్మం, జాకబ్, సల్మాన్ రాజ్, అరుణ్, తామస్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న క్రిస్టియన్‌సెల్ జిల్లా అధ్యక్షులు వైపి.బాబు

అనంతపురం జిల్లాలో రజక వెల్ఫేర్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ చైర్మన్ సి.సావిత్రి పర్యటన

అనంతపురం న్యూటౌన్, జనవరి 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో రజిక వెల్ఫేర్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ చైర్మన్ సి.సావిత్రి పర్యటనలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రజక వెల్ఫేర్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ చైర్మన్ సి.సావిత్రి మాట్లాడుతూ.. ఈ రోజు అనంతపురం జిల్లాలోని గుత్తి, గుంతకల్, తాడిపత్రి, అనంతపురం టౌన్ తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించడం జరిగిందని, ఈ సందర్భంగా చాలా సమస్యలు నా దృష్టికి వచ్చాయని తెలిపారు. రజకలకు ఆర్థిక సహాయం కావాలని, ఎందుకంటే దాదాపుగా 10 సంవత్సరాల కిందట ధోబి ఘాట్లు నిర్మించడం జరిగిందని, ఇప్పుడు దాదాపు శిథిలావస్థలో ఉన్నాయని, అప్పటి నుంచి ఎలాంటి మరమ్మత్తులు చేయలేదని, వృత్తిపరంగా చాలా ఇబ్బందులు పడుతూన్నరని తెలిపారన్నారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించడం కొరకు వారికి ఆర్థికంగా సహాయం అందించడం ఎంతో అవసరమని అన్నారు. ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లుటకు ఒక వారధి క ఆవాలని దీనికి రజక కులానికి సంబంధించిన ఒక స్త్రీ లేదా పురుషుడు సమస్యలో ఉన్నారంటే ఆ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లుటకు చాలా ఇబ్బందిగా ఉన్నదని గతంలో ఇలాంటి సమస్యకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఒక వెల్ఫేర్ కమిటీ ఉండేదని, ఇప్పుడు పని చేయడం లేదన్నారు. జీఓ నెంబర్ 6 ప్రకారం వెల్ఫేర్ కమిటీలో జిల్లాలోని రజక కులానికి చెందిన నలుగురు సభ్యులను నియమిస్తారని, అందులో ఒక మహిళ కచ్చితంగా ఉండేవారని, ఇలా ఒక రెవెన్యూ డివిజన్‌కు ఒకడు ఉండే విధంగా జిల్లా కలెక్టర్ చైర్మన్ ఉండే విధంగా ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. అప్పుడు రజకుల సమస్యలను ఆ కమిటీ మీటింగ్‌లో చర్చించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. జీవో నెంబర్ 6 ప్రకారం త్వరలో రెండు జిల్లాలో కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా సమస్యలను పరిష్కరించేందుకు వీలవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్‌ని కలిసి జిల్లాలో, రాష్ట్రంలో జీవో నెంబర్ 27 అమల్లోకి తీసుకురా వాలని వినతి పత్రం అందిస్తు న్నామని తెలిపారు. జీవో నెం బర్ 27, సంవత్సరం 1996లో వచ్చిందని, ఈ జీవోలో ప్రభు త్వానికి సంబంధించిన ప్రభు త్వ ఆసుపత్రులు, ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టల్స్‌లో బట్టలు ఉతికే కార్యక్రమాన్ని కేవలం రజకులకు మాత్రమే ఇవ్వాలనే ప్రతిపాదన జీవో నెంబర్ 27లో ఉందని తెలిపారు. మున్సిపాలిటీ, పం చాయితీ స్థలాలలో నిర్మించబడిన షాపు రూములలో రజకులకు లాండ్రి పెట్టుకోటానికి 5 శాతం షాపులు కేటాయించాలని తెలిపారు. ఇంత వరకు ఎక్కడ అమలు క ఆలేదని తెలిపారు. ఐదు శాతం షాపు రూములను కేటాయించే విధంగా ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రజకులకు సంబంధించిన కాంట్రాక్టు ఉద్యోగాలు రజకులకు మాత్రమే కేటాయించాలని అప్పుడే వారు వృత్తి పరంగా అభివృద్ధి చెందుటకు అవకా శాలు ఉన్నాయని తెలిపారు. అనంతపురం, సత్యసాయి జిల్లాలో మెడికల్ క ఆలేజీలు పెద్దపెద్ద ఆసుపత్రులు ఉన్నాయని వీటన్నింటికీ పాత పద్ధతుల్లా కాకుండా అత్యాధునికంగా మార్పు చేసి రజక యువకులకు ఉపాధి కల్పిస్తారని, పాత ధోబి ఘాట్ స్థానంలో మోడ్రన్ ధోబి గాట్స్ ఏర్పాటు చేయాలని రజక యువతి, యువకులకు ఉపాధి కల్పిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. దీనిని కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, ఎంపి దృష్టికి తీసుకెళ్లి రజకులకు సహాయం అందించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో రజక వెల్ఫేర్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ డైరెక్టర్ రామాంజి, ఇడి బిసి వెల్ఫేర్ అధికారి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ సావిత్రి

వైభవంగా శ్రీ అంకాలమ్మ శ్రీ కుంటెమ్మ జాతర

ప్రతిఏటా రాతిదూలపు పోటీలకు విరాళాన్ని అందిస్తాం

శింగనమల నియోజకవర్గ వైసీపీ నాయకులు నాగులగుడ్డం వెంకటరమణ

పామిడి, జనవరి 21 ప్రభాతవార్త

పట్టణ శివారుప్రాంతం కొండూరు రోడ్డులో వెలసిన శ్రీ అంకాలమ్మ శ్రీ కుం టెమ్మ అమ్మవార్ల 17వ జాతర మంగళవారం అత్యంత వైభవంగా ప్రారం భమైంది. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టి అమ్మవార్ల కృపకు పాత్రులవుతూ తీర్థప్రసాదాలను స్వీకరించారు. ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ అంకాలమ్మ శ్రీ కుంటెమ్మ అమ్మవార్లను దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తులతో దేవాలయ ప్రాంతం కిటకిటలాడింది.

శింగనమల వైసీపీ నాయకులు నాగులగుడ్డం వెంకటరమణ దేవాలయానికి చేరుకుని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరి గిన రాతిదూలపు పోటీలను నాగులగుడ్డం వెంకటరమణ ప్రారంభించి రెండవ బహుమతి రూ.15 వేలను విరాళంగా అందజేస్తూ ప్రతిఏటా నా వంతు సహకారంగా ఇంతే మొత్తాన్ని అందజేస్తానని తెలిపారు. రాబోవు కాలమంతా వ్యవసాయం మీదనే కేంద్రీకృతం అవుతుందని తిరిగి రైతులకు మంచికాలం వస్తుందన్నారు. ఇలాంటి పోటీలను నిర్వహిం చటం ద్వార భారతీయ సంస్కృతిని ఇనుమడింపజేస్తుందని వీటికి ఎల్లప్పుడూ ప్రోత్సాహాన్ని అందజేస్తామని వెల్లడించారు. జాతరను పుర స్కరించుకుని కొన్నేళ్ళుగా ఇక్కడ రాతిదూలపు పోటీలను నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందని తెలియజేసిన దేవాలయ కమిటీ సభ్యులు వైసీపీ నాయకులు నాగులగుడ్డం వెంకటరమణను ఘనంగా సన్మానించారు.

రాతిదూలపు పోటీలను ప్రారంభిస్తున్న నాగులగుడ్డం వెంటరమణ

రాతిదూలపు విజేతలకు బహుమతిని అందజేస్తున్న దృశ్యం

పాస్టర్లలకు అండగా జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

55వ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు

అనంతపురం రూరల్, జనవరి 21 ప్రభాతవార్త:

అనంత జిల్లాలోని పాస్టర్లలకు,వారి కుటుంబ సభ్యులకుజిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అండగా ఉండి వారికి అన్నీ విధాలుగా సహాయ సహకరాలు అందిస్తున్నమని జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం రాచాన పల్లి పంచాయితీలోని యేసుకృపా మందిరంలో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 55వ సర్వసభ్య సమావేశంను జిల్లా అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన కమిటీ సభ్య లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నిజామాబాద్ డిస్ట్రిక్ట్ నిర్మల్ మినిస్ట్రిస్ అపోస్తలుడు జయరాజు హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ దేవునికి ఎలాగ సేవ చేయలో మనము తెలుసుకోవాలన్నారు. కొందరు దేవుని పిలుపుతోను మరికొందరు దేవుని పిలుపులేకున్నా సేవచేయడం జరుగుతుందన్నారు. దైవ సేవకులు దేవుని ఆరాధించాలని, దేవుని ఆరాధించుటకే ఆయన మానవ జాతిని తయారు చేసుకున్నాడని ఏసుక్రీస్తు ప్రభువు వారిని వెంబండించిన వారందరిలో జక్కయ్య ఆరాధన దేవునికి నచ్చిన ఆరాధన అని అలాంటీ ఆరాధనే దేవు నికి అని అలాంటీ ఆరాధనే చిత్త ప్రకారమైన ఆరాధన చేసే వారిగా మనము ఉండాలన్నారు. అదే విధంగా సేవకులలో ప్రేమ, ధైర్యం, నీతి,దాసుని పని,ప్రతిష్ట, జీవితంలేక, పరిశుద్ధత కలిగి ఉండాలన్నారు అనంతరం పాస్టర్లుకుబ్యాగులు అందజేశారు. అసోసియేషన్ తరుపున అతిధులకు మూమెంటో, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ నవీన్‌కుమార్, పి.మార్కు, మనష్టే, జీవన్‌బాబు, రూఫస్ కుమార్, లాబాన్‌సుధా కర్,వాసు అనిల్ కాంత్, వైపి.బాబు, జహం గీర్ జాషువా, నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు జే.ఆనంద్‌రెడ్డి, దైవసేవకులు పాల్గొన్నారు.

పాస్టర్లకు బ్యాగులు అందజేస్తున్న దృశ్యం.

సూక్ష్మ పోషక ఆహారంపై అంగన్‌వాడి టీచర్లుకు శిక్షణ తరగతులు

అనంతపురం రూరల్, జనవరి 21 ప్రభాతవార్త:

గర్భిణీలు,బాలింతలు,ఎదిగే పిల్లలు సూక్ష్మ పోషక ఆహారం తీసుకోవా లని జిల్లా వైద్య అధికారిని డాక్టర్ ఈబి దేవి,పిడి వనజఅక్కమ్మ తెలిపారు. అంగన్‌వాడి టీచర్లులకు సూక్ష్మ పోషక ఆహారంపై ఇన్స్టిట్యూట్ గ్లోబల్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఐటిసి వారి సహకారంతో స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం డిబడ్మ్యాఎంఎలో 60 మందికి 2 రోజుల శిక్షణా కార్యక్రమాని డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ దర్గయ్య నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా వైద్య అధికారిని డాక్టర్ ఈబి దేవి,పిడి వనజ అక్కమ్మ,డాక్టర్ హరిఓం సోలాంకిమౌలానా ఆజాద్ హజరైయ్యారు.ఈ సంర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు, ఎదిగే పిల్లలు సూక్ష్మ పో షక ఆహారం బాగాతీసుకోవాలన్నారు. అలాగే వారు ఐయోడిన్ వాడకం వలన ఎంతో ఉపయోగం ఉందని వారికి పిల్లలు తెలివైన వారు పుటతారన్నారు. అంగ వైకల్యం రాకుండా ఉండాలంటే ఐ యోడిన్ సూక్ష్మ పోషక ఆహారం తీసకో వాలన్నారు. ఫుడ్ పిరమిడ్‌ను పాటిస్తే ఎన్నో ఆనారోగ్య సమస్యలు నివారించు కోవచ్చారు. అంగన్‌వాడి టీచర్లు శిక్షణలో నేర్చుకున్న విషయల నుక్షేత్రస్థా యిలోకి తీసుకపోతే ప్రజలు ఆరోగ్యంగా ఉంటాం న్నారు. ఈకార్యక్రమంలో సదర్శన్‌రెడ్డి, మహమ్మద్, పతలయ్య, రహేన, రమ ణమ్మ, ఐదు మండలలా అంగనవాడి టీచ ర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి టీచర్లులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం.

మీడియా రంగంలో జెమిని ప్రసాద్ సేవలు మరువలేం

(మొదటి పేజీ తరువాయి) హాజరై నందిని దేవ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. నందినేని దేవప్రసాద్ జీవితం మొత్తం నిస్వార్థంగా మీడియా రంగానికే పరిమితం అయ్యారన్నారు. ఆయన మీడియా రంగంలోనే కాకుండా 1983లో తెలుగు విద్యార్థి, తెలుగు యువతల్లో కూడా పని చేశారని, ఆయన జీవితంలో ఎన్నో విలువైన ఆస్తులు కోల్పోయారని, విలువలతో కూడిన జీవితం ఆయన చేశారన్నారు. అవివాహితుడైన ఆయనకు సమీప పందువులు ఎవరూ లేరని జర్నలిస్టులే కుటుంబంగా భావించి ప్రెస్‌క్లబ్‌ను ఇల్లుగా బావించారన్నారు. జర్నలిస్టుగా ఆయన మచ్చలేని వ్యక్తిగా నిలిచారన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్ మాట్లాడుతూ.. దేవప్రసాద్ జర్నలిజం వృత్తిలో అంకిత భావంతోపని చేసిన వ్యక్తి అని అభిప్రాయ పడ్డారు. ఒకవైపు తాము కరువు, రైతుల విషయంలో పోరాడుతు ంటే, తమకు జర్నలిజం ద్వారా ఎంతో బలాన్ని ఇచ్చిన వ్యక్తి అని గుర్తు చేశారు. దేవినేని ప్రసాద్‌ను జెమిని ప్రసాద్‌గా పిలుస్తారని, జిల్లా సమస్యలపై ప్రతి జర్నలిస్టు ఆయన తరహాలోనే పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నాయకులు మచ్చా రామలింగారెడ్డి తన ప్రసంగంలో.. దేవప్రసాద్ ఒక అజాత శత్రువుగా అందరితో సన్నిహితంగా ఉండేవాడని, ఆయనకు జర్నలిస్టులే ఒక కుటుంబ సభ్యులుగా ఉండటం గొప్ప విషయమన్నారు. కొడిమి జర్నలిస్టు కాలనీలో ఆయన పేరు మీదుగా ఉన్న ఇంటిని లైబ్రేరీగా మారుస్తామని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. ఏపి డబ్ల్యూజెఎఫ్ నాయ కుడు, ఐన్యూస్ బ్యూరో ఇన్‌చార్జ్ రేపటి రామాంజి నేయులు, సీనియర్ జర్నలిస్టు తలారి రామాంజినే యులు, ఆజాద్, రామకృష్ణ, భాస్క ర్‌రెడ్డి, ఆర్‌టివి నాయుడు తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తొలితరం మీడియా జర్నలిస్టుగా దేవప్రసాద్ ఎన్నో సేవలు అందించారన్నారు. ఏ రోజు తన స్వార్థం కోసం కానీ, డబ్బు కోసం కానీ ప్రసాద్ పని చేయలేదన్నారు. ప్రెస్‌క్లబ్ పెద్దన్నగా గుర్తింపు పొందిన ఆయనకు నివాళులు అర్పించేందుకు ఇంత మంది రావడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో ఆయన పేరుమీదుగా మీడియా జర్నలిస్టులకు అవార్డులు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని ఏపిడబ్ల్యూజేఎఫ్ నేత రేపటి రామాంజినేయులు వెల్లడించారు. ప్రెస్‌క్లబ్‌లో కూడా ఆయన పేరు చిరస్థాయిగా ఉండే విధంగా కొన్ని పనులు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ ఆవరణలో కొన్ని మొక్కలను సీనియర్ జర్నలిస్టులు తలారి రామాంజినేయులు, ఆజాద్ తదితరులు నాటారు.

: దేవప్రసాద్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

దేవప్రసాద్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీనియర్ జర్నలిస్టులు

బీజేపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడుగా కొనకండ్ల రాజేష్ ఎంపిక

నార్పల,జనవరి21 ప్రభాతవార్త: బీజేపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా కొనకండ్ల రాజేష్ ఎంపికయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.నార్పల మండల అధ్యక్షుడు వడ్డి ప్రభాకర్ రెడ్డి పుష్ప గుచ్చాలతో రాజేష్‌కు అభినందనలు తెలిపారు. "మీ నాయకత్వంలో బీజేపీ మరింత బలపడుతుంది" అని పేర్కొ న్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నార్పల మండల ప్రజల సమస్యలపై సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రావణి

నార్పల: జనవరి 21 ప్రభాతవార్త: శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్య,పారిశుద్ధం, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలపై అధికారులు శ్రద్ధ వహించాలన్నారు.ప్రజలు సమస్యలపై ఇచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా జవాబు దారితనం చూపాలని సూచించారు.ఇంతే కాకుండా,ఇంటి స్థలాలు కలిగి అర్హులైన పేద వారందరికీ పక్కా ఇండ్ల మంజూరు కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు ఆర్టీఓ

నార్పల: జనవరి 21 ప్రభాతవార్త: నార్పల మండల పాత బస్టాండ్‌లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు 2025 సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఆర్టీవో రాజగోపాల్ అధ్యక్షతన తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.ఆర్టీవో రాజగోపాల్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపడం, లైసెన్సు లేకుండా మైనర్లకు వాహనాలు ఇవ్వడం, హెల్మెట్ లేకుండా మోటార్ బైక్ నడిపే విషయాలను తీవ్రంగా తప్పుబట్టారు. డ్రైవింగ్ చేసేటప్పుడు అన్ని రకాల డాక్యుమెంట్స్ ఉండాలన్నారు.రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. నాలుగు రోడ్ల కూడలిలో నూ రోడ్డు కి ఇరువైపులా లెఫ్ట్,రైటు ఇండికేషన్ వేస్తూ రోడ్డు దాటాలి అన్నారు.ప్యాషింజర్ చేయి ఎత్తి ఆటో నిలిపే ముందు ఒక్క సారి వెనుక వైపు వెహికెల్స్ వస్తున్నాయా లేదా చూసుకొని ఆపాలి సడన్గా మీరు బ్రేకు వేయడంవల్ల వెనక వైపు వచ్చే వాహనాల వారు ఇబ్బందులకు గురవుతున్నారు అంటూ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డ్రైవర్లు,ఎఎస్ఐ, నాగరాజు, నార్పల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

.డాకు మహారాజ్ విజయోత్సవ సభ ఏర్పాట్లు పరిశీలన

- ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలో జరగనున్న డాకు మహారాజ్ సినిమా విజయోత్సవ ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. హీరో నందమూరి బాలకృష్ణ నటించిన ఈ సినిమా ఇటీవల గ్రాండ్ సక్సెస్ అయిం ది. ఈ నేపథ్యంలో అనంతపురంలో విజయోత్సవ సభను నిర్వహిస్తున్నారు. మొదట్లో ఈ సనిమాకు సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు భారీ ఏర్పాట్లు చేశారు. అయితే తిరుపతిలో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కార్యక్రమం రద్దైంది. అనంతరం చిత్ర యూనిట్‌తోపాటు హీరో నందమూరి బాలకృష్ణ కచ్చితంగా విజయోత్సవ సభ అనంతపురంలోనే నిర్వహించాలని భావించారు. ఇందులోభాగంగా బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీ అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో విజయోత్సవ సభ జరగనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు. ఎన్‌బికె హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో ప్రచారరథం ఏర్పాటు చేయగా, ఈ రథాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. విజయోత్సవ భారీ స్థాయిలో జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయని వివరించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారన్నారు. మరోవైపు అభిమానులు కూడా సమ్యమనంతో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశ్శారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

కూచిపూడి నృత్యంలో స్వర్ణ నంది అవార్డును బహుకరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 21 ప్రభాతవార్త

హౌసింగ్ బోర్డులో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల-8లో చదువుతున్న విద్యార్థులు అద్వైత భూషణ్‌కి శ్రీత్యాగరాయగాన సభ ప్రధాన మందిరంలో కూచి పూడి నృత్యంలో స్వర్ణ నంది అవార్డును బహుకరించారు. లక్ష్యమోహన్‌కి అండర్-17 కింద జాతీయ పాఠశాల క్రికెట్ పోటీలకు ఎంపిక య్యారు. ధార మోహన్ స్టేట్ ప్రాబబుల్స్ క్రికెట్ మ్యాచ్‌కి ఎంపికయ్యారు. శ్రీ చైతన్య స్కూల్ ఏజిఎం సుబ్బారెడ్డి ప్రతిభను కొనియాడి, అభినంది ంచారు. ప్రిన్సి పాల్ నేత్రావతి హై స్కూల్ కోఆర్డినేటర్ నాగభూషణం, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ సబిత పీఈటి శివ ప్రకాష్ సుహాసిని, ఇన్‌చార్జ్ దైవకృప అర్షియా రషిదా ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు వారి ప్రతిభను అభినందించారు. వారికి ప్రిన్సిపాల్ నేత్రావతి ప్రత్యేకంగా అభినందించారు.

కూచిపూడి నృత్యంలో స్వర్ణ నంది అవార్డును బహుకరిస్తున్న దృశ్యం

పరిటాల రవీంద్ర వర్ధంతికి తరలిరండి

రూరల్ మండల టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, జనవరి 21 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి కీర్తిశేషులు పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకలు ఈ నెల 24వ తేది రాప్తాడు నియో జకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత మ్మ,యువ నాయకులు పరిటాల శ్రీరామ్,పరిటాల సిద్దార్థలు రామగిరి మండలం వెంకటాపురంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కావున ఈ వర్ధంతి వేడుకలకు రూరల్ మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పరిటాల రవీంద్ర ఘూటు వద్ద ఘనంగా నివాళులర్పిం చాలని రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్,క్లస్టర్ ఇన్‌చార్జులు పామురాయి రఘు,మురళి, మాజీ కన్వీనర్ జయకృష్ణ,నాయకులు పిలుపునిచ్చారు.

మాట్లాడుతూ టిడిపి నాయకులు.

రమేష్ కు తెలుగు కీర్తి అవార్డ్

అనంతపురం ఓల్డ్ టౌన్, జనవరి 21 ప్రభాతవార్తఅనంతపురం నగరానికి చెందిన ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్‌కు తెలుగు కీర్తి అవార్డు లభించింది మంగళవారం విజయవాడ శ్రీ కౌతా పూర్ణానంద విలాస్ కళావేదికలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా సుంకర రమేష్ అవార్డును అందుకున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కవులు కళాకారులు సామాజిక కార్యకర్తలకు ఈ అవార్డుతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బోయి భీమన్న సాహితీ నిధి ట్రస్ట్ చైర్ పర్సన్ బోయి హైమావతి, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, అంతర్జాతీయ సమన్వయకర్త, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరి భూషణం, ప్రొఫెసర్ తరపట్ల సత్యనారాయణ, జాతీయ మీడియా ప్రతినిధి అమ్మా బమ్మిడి తదితరులు పాల్గొన్నారు

అవార్డును అందుకుంటున్న సుంకర రమేష్

హిందూపురం అభివృద్ధికి అహుడ సంపూర్ణ సహకారం అందించాలి హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ

అనంతపురం ఓల్డ్ టౌన్ , జనవరి 21 ప్రభాత వా హిం దూపురం పర్యటనకు విచ్చేసిన హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణను మంగళవారం ఆయన అధికారిక కార్యాలయంలో జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతోపాటు హిందూప

అప్పుడు నష్టాల్లో.. ఇప్పుడు సంక్షోభంలో నుంచి గట్టెక్కించారు

- విశాఖ ఉక్కు పరిశ్రమ.. ఆంధ్రుల హక్కు అన్నది చంద్రబాబు నిరూపించారు - ప్రైవేటీకరణ ఆపడమే కాకుండా రూ.11,440 కోట్లు తీసుకొచ్చారు - రాష్ట్రాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ హర్షం - జగన్ ది స్వార్థం..చంద్రబాబుది ప్రజల కోసం తాపత్రయం సునీత, శ్రీరామ్‌లు

రామగిరి, జనవరి 21 ప్రభాతవార్త

విశాఖ ఉక్కు పరిశ్రమను 2002లోఆర్థిక నష్టాల్లో నుంచి కాపాడింది.. నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని, రాష్ట్రాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తమ క్యాంపు కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ.. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయకుండా ఆపడంపై హర్షం వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అంటే అది కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదని ఆంధ్రుల సెంటిమెంట్ అని అన్నారు. ఎన్నో పోరాటాలు ఉద్యమాలతో సాధించుకున్న ఈ పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తుంటే గత ప్రభుత్వంలో జగన్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారన్నారు. పైగా తన కేసుల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేందుకు కూడా జగన్ వెనుకాడలేదన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అప్పట్లో అన్ని విధ్యాలుగా సహకరించేందుకు జగన్ సిద్దమయ్యారన్నారు. అయితే ఈ లోగా ఎన్నికలు రావడం, ఆయనకు ప్రజలు బలంగా బుద్ధి చెప్పడంతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు వచ్చాంన్నారు. ఆయన అధికారం లోకి వచ్చిన రోజు నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని సునీత, శ్రీరామ్ వెల్లడించారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాధించార న్నారు. విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలన్న దానిపై చంద్రబాబు అహర్నిశలు శ్రమించారన్నారు. దాని ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్యాకేజీ ఇచ్చిందన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయి ందని, ఎన్డీఏ ప్రభుత్వం అధికా రంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభి వృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్ర మపై ప్రత్యేక దృష్టి సారించిం దన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టె క్కాలంటే రూ.18 వేల కోట్లైనా అవ సరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంపి భరత్ తదితరులు విన్నవించిన కొద్దిరోజులకే ఎమర్జెన్సీ అ డ్వాన్స్ ఫండ్ కింద జీఎస్‌టి చెల్లిం పుకు రూ.500కోట్లు, మ ఉడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు. నేడు స్టీల్‌ప్లాంట్‌ను సంక్షోభం నుంచి ఆదు కునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా 11,440 కోట్లు సాయాన్ని కేంద్రం ప్రకటించడం హర్షనీయమన్నారు. నిన్నటి వరకు దుష్ప్రచారం చేసిన వైసీపీ నాయకులు దీనికి ఏం సమాధానం చెప్తారని వారు నిలదీశారు. కేవలం విశాఖ ఉక్కు పరిరక్షణే కాదు, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయని, ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటిశాఖ మంత్రి నారాలోకేష్ వలననే సాధ్యమవుతోందని పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు

జగన్ విధ్వంసక పాలనతో రాష్ట్రం సంక్షోభంలోకి నెట్టబడింది

- చంద్రబాబు సంస్థ నాయకత్వంలో అభివృద్ధి వేగమందుకుంది - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జనవరి 21 ప్రభాతవార్త

జగన్ విధ్వంసక పాలనతో రాష్ట్రం సంక్షోభంలోకి నెట్టబడిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమస్త నాయకత్వంతో అభివృద్ధి వేగం పుంజుకుందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లతో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పత్రికా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వం వైఫల్యం కారణంగా అభివృద్ధి అట్టడుగుకు చేరుకుందని, ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కు నెట్టేశారని, ఆమె విమర్శించారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక పక్క అభివృద్ధి, మరోపక్క సంక్షేమ పథకాలు అమలు దశల వారీగా చేస్తూ కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్రానికి నిధుల మంజూరుకు కృషి చేస్తుంటే వైసిపి నేతలు జీర్ణించుకోలేక పోతున్నార న్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు 11,440 కోట్ల రూపాయలు తీసుకురావడం కూటమి ప్రభుత్వ ఘనత అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన కూడా విజయ వంతంగా సాగుతోంది. ఐటి, ఫార్మా ఇతర పరిశ్రమలు త్వర లోనే రాష్ట్రానికి రానున్నాయని, వైసీపీ నేతలు తోక ముడుచుకుని కూర్చునే విధంగా ప్రజలు తీర్పునిచ్చిన విషయం గుర్తు పెట్టుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

సీఎం చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా..!

మడకశిర టౌన్ జనవరి 21 ప్రభాతవార్త, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఖి కేంద్ర ముఖ్య మంత్రి కుమారస్వామిల కృషితోనే స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు ఆర్థిక ప్యాకేజీ సాధించిన ఘనత వారికే దక్కుతుందని ఎమ్మెల్యే రాజు . మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మంగళవారం ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలు మాట్లాడుతూ: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న సత్యాన్ని గుర్తించి ఉదారంగా వ్యవహరించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలుపుతు న్నామన్నారు . ముఖ్యమంత్రి కుమారస్వామి ప్లాంట్ సందర్శించి కార్మికులు అధికారులతో చర్చించారని వారు తెలిపారు .ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్ర రాష్ట్రానికి వరం లాంటిదని విశాఖ కర్మాగారం అని వేలాది మంది తెలుగోళ్ళు కలిసి వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ కర్మాగారంను పునరుజ్జీవింపజే యడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోందని ఇందుకు నిదర్శనమే విశాఖ స్టీల్ ప్లాంట్ పరిశ్రమకు కేంద్రం నుంచి 11, 440 వేల కోట్ల రూపాయలు ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదిం చినట్లు వారుతెలిపారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి. కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని సీఎంగా జగన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళవాడని నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం తగిన విధులు రాబట్టుకోవడానికి ఢిల్లీ వెళ్తున్నారని వారు తెలిపారు. విశాఖ ఉక్కును ప్రైవేటు వరం చేయాలి. ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నా రన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపో యిందని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సాదించిందన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.16 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, తదితరులు వెంటనే 1,650 కోట్ల రూపాయలను విడుదల చేసిందన్నారు జగన్ గత ఐదు సంవత్సరాల కాలంలో తన సొంత ప్రయోజనం కోసమే ఢిల్లీ వెళ్లి వచ్చారని రాష్ట్ర ప్రయోజనాలను విశ్వమించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. మండల కన్వీనర్లు దానీ రెడ్డి .లక్ష్మీ నారాయణ . జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజు నాథ్.నాయకులు .కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

గిరిజనులకు అండగా కమిషన్ పనిచేస్తుంది

- గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి రూ.250 కోట్లు విడుదల

- జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ మెంబర్ జాతు హుస్సేన్

పుట్టపర్తి (కలెక్టరేట్), జనవరి 21, ప్రభాతవార్త

గిరిజనులకు అండగా షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ పనిచేస్తుందని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ మెంబర్ జాతు హుస్సేన్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లాలో ఒక్కరోజు పర్యటనలో భాగంగా కదిరి, ముదుగుబ్బ మండలాలలో పలు తండాలను సందర్శించి అనంతరం పుట్టపర్తి కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన, జిల్లాలో షెడ్యూల్డ్ తెగల సమగ్ర అభివృద్ధికి విద్యా కార్యక్ర మాలు, జీవనోపాధి కోసం, ఆర్థిక మద్దతు, పథకాలు, అట్రాసిటీ నివారణ చట్టం, అటవీ హక్కుల చట్టం, తండాల్లో మౌలిక వసతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వి రత్న, డిఆర్ఓ విజయసారథి, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డీవోలు, సువర్ణ, మహేష్, శర్మ, ఆనంద్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు జిల్లాలోని వివిధ శాఖల హెచ్.ఓ..డి లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషన్ మెంబర్ మాట్లాడుతూ జిల్లాలో పలు తాండాలలో అనేక సమస్యలతో తాండ ప్రజలు ఉన్నారని. వారి సమస్యలు పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు. భారత రాజ్యాంగ అందించిన రక్షిత యంత్రాంగం ప్రకారం గిరిజనుల ప్రయోజనాలను పరిరక్షించడం, సంక్షేమం మరియు అభివృద్ధి పథకాలను అమలు చేయడం ద్వారా అధికారుల కృషి ఎంతో అవసరమని తెలిపారు రాజ్యాంగం 89వ చట్టం సవరణ ద్వారా 2003 లో షెడ్యూల్డ్ తెగల కొరకు జాతీయ కమిషన్ పనిచేస్తుందని ఆయన తెలి పారు. గిరిజన వర్గాలకు సంబ ంధించిన పరిరక్షణలను ఉల్లంగి ంపు వినుతులు స్వీకరించి ప్రభుత్వానికి మా కమిషన్ దిశ నిర్దేశం చేస్తుందని తెలిపారు. అట్టడుగు వర్గాల అభివృద్ధికి జిల్లా అధికారులు కృషి చేయా లని పేర్కొన్నారు. గిరిజనుల ఆరోగ్య సంరక్షణ చెరువ చేయ డంతో పాటు వ్యాధి కేంద్రీక ఆరోగ్య సంరక్షణకు మించి గిరిజనుల ఆరోగ్యం అభివృద్ధికి జిల్లా వైద్య శాఖ ప్రత్యేక కృషి చేయాలని తెలిపారు. అట్రా సిటీ నివారణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని అధికారులు ఆదేశించారు. అన్ని తండాల కాలనీలలో రోడ్లు, విద్య త్తు, త్రాగునీరు, మంచి గృహాలను, నిర్మించాలని అధికారులు ఆదేశించారు. అత్యధిక గిరిజనులు ఉన్న ప్రాంతాలను పంచాయ తీలుగా, సచివాలయాలుగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పలు సమస్యలపై వినతులు స్వీకరించడం జరిగిందని వాటిని మీ పరిధిలో ఉన్న వాటిని క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు సంక్షేమ ఫలాలను గిరిజనులకు అందించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై మా కమిషన్ ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. పలు సమస్యలతో కార్యాలయంలో వచ్చిన గిరిజనులను మానవతాదృక్పథంతో వారి సమస్యలను ఆలకించి పరిష్కరించే దిశగా మీరు కృషి చేయాలన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని అట్టడుగు వర్గాలైన గిరిజనులను అభివృద్ధి చేయడంలో అధికారులు కృషి చేయాలని తెలిపారు. మరల మూడు నెలలలో క్షేత్రస్థాయిలో నా పర్యటన ఉంటుందని తెలిపారు. వివిధ గిరిజన సంఘాల నుంచి వినుతుల స్వీకరించారు.

మాట్లాడుతున్న జతీయ షెడ్యుల్ తెగలకమీషన్ మెంబర్ జాతు హుస్సేన్

.ప్రతి ఇంట్లో ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

- మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెద్యే దగ్గుపాటి

- 28 డివిజన్ అశోక్ నగర్ మీ ఇంటికి- మీ ఎమ్మెల్యే కార్యక్రమం

అనంతపురం అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

.ప్రతి ఇంట్లో ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని, అందుకు అనుగుణంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గనరంలోని 28వ డివిజన్ అశోక్ నగర్ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఉదయం 7 గంటల నుంచే మున్సిపల్ అధికారులు, స్తానిక టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇంటిం టికీ వెళ్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. చాలా మంది డ్రైనేజీ సమస లు, గత ప్రభుత్వంలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నా మాకు రాలేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో ఏ ఒక్క పని జరగలేదన్న ఆవేదన ప్రజల్లో ఉందన్నారు. కానీ ఈ ఆరు నెలల్లో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. ఫించన్లు, రేషన్ క్రమం తప్పకుండా అందుతోందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో వేలాది మంజూరయ్యాయని గొప్పలు చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఒక్కరికి కూడా అందించిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా 8 వందల ఇళ్లు మంజూర య్యాయని, వాటిని త్వరలోనే ప్రారంభి స్తామన్నారు. మరోవైపు ప్రతి ఇంట్లో చదువుకున్న వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు వారే ఒక పారిశ్రామిక వేత్తగా మారే అవకాశాల్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలార్ బాషా, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్.మూర్తి, పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్‌మెంట్ కార్పో రేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మి నరసింహులు, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమే శ్వర్, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహా, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

వ్యవసాయ రంగానికి పెద్దపీట..!

మడకశిర టౌన్ జనవరి 21 ప్రభాతవార్త,

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని లో వోల్టేజి సమస్య నివారించడానికి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందని టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు తెలిపారు, మంగళవారం పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో వందమంది వ్యవసాయ రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా వారికి పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ : మడకశిర నియోజకవర్గ ప్రాంతంలో నెలకొన్న లో వోల్టేజి సమస్యలను నివారిం చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వివరించడంతో వెంటనే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు 100 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను వ్యవసాయ రంగానికి మంజూరు చేశారని వారు పేర్కొన్నారు, రైతుల పొలాల్లో తక్షణమే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అమర్చే విధంగా విద్యుత్ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని వారు తెలిపారు, గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి సర్కారు రైతులను ఆదుకోవడంలో వివక్షత చూపిందని పేర్కొన్నారు, రైతులకు మౌలిక సదుపాయాలు అందించకుండా రైతులను అప్పుల ఊబిలో కూరుకు పోయేలా వైసిపి ప్రభుత్వం చేసిందని మండిపడ్డారు, దీంతో అప్పులు బాధలు తట్టుకోలేక రైతులు ఆత్మహత్యల బాటపటాల్సిన పరిస్థితిని జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారన్నారు, గత ఐదేళ్లలో రైతుల ఆత్మహత్యలు దేశంలోని ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానం, కౌలు రైతుల ఆత్మహ త్యల్లో ఏపీ రెండవ స్థానంలో నిలిచిందని వారు గుర్తు చేశారు, కేంద్ర ప్రభుత్వం నివే దికలను పరిశీలిస్తే రైతులను జగన్‌రెడ్డి ప్రభుత్వం ఏ విధంగా విస్మరించిందో అర్థం అవుతుందని పేర్కొన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు అండగా నిలబడుతుందన్నారు, రైతుల ప్రతి అవసరాన్ని తీర్చేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు, ధాన్యం కొను గోలు ప్రక్రియను కూడా వేగవంతంగా చేయడంతో పాటు రైతుల ఖాతాలో కేవలం 45 గంటలలోపు ధాన్యం డబ్బులు వేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు, రైతు బాగుంటే దేశం బాగుంటుందనేది కూటమి ప్రభుత్వం నినాదమని రైతులంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో విడతల వారీగా వ్యవసాయ రైతులకు 410 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను త్వరలోనే అందజేస్తామని వారు తెలిపారు , ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , ఐదు మండలాల కన్వీనర్లు , కౌన్సిలర్లు , సర్పంచులు , విద్యుత్ శాఖ హిందూ పురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూపతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగన్న, ఏఈలు విశ్వనాథ్, నిజాముద్దీన్ ,నాగరాజు , నాయకులు .కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,

జగన్ అమ్మాలనుకున్నాడు.. సీఎం చంద్రబాబు నిలబెట్టారు

- విశాఖ స్టీల్‌ప్లాంట్‌ప్రైవేటీకరణకు చంద్రబాబు బ్రేక్ వేశారు - తన కేసుల కోసం స్టీల్ ప్లాంట్ అమ్మాలని చూశాడు - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం

అనంతపురం అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

గత ఐదేళ్లలో తన కేసులు కొట్టి వేయించుకునేందుకు జగన్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఇతర పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నంని రాజధాని చేస్తానంటూ జగన్ ఆ ప్రాంతాన్ని సర్వనాశనం చేశాడన్నారు. తన విలాసాల కోసం ప్రజల డబ్బుతో ఒక భారీ భవనాన్ని నిర్మించుకున్నాడని విమర్శలు చేశారు.

తన కేసులను మాఫీ చేయించుకునేందుకు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేసేందుకు జగన్ సిద్దం అయ్యాడన్నారు. చంద్రబా బు ముఖ్యమంత్రి అయిన ఆరు నెలలలోపే విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు బ్రేక్ వేశారన్నారు. ప్రధాని మోదీ హోం మంత్రి అమిత్‌షాతో మాట్లాడి ప్రైవేటీకరణ ఆపడమే కాకుండా 11,440 కోట్ల ప్యాకేఈజిని కూడా తీసుకొ చ్చారని అన్నారు. ముఖ్యమ ంత్రి, ఐటి శాఖ మంత్రి నాయ కత్వంలో పెద్ద ఎత్తున పరిప్ర మలు వస్తున్నాయని ఇప్పటికే ఐటి ఫార్మా కంపెనీలు పరిశ్రమ స్థాపనకు ముందుకు వచ్చాయన్నారు. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి మంత్రి నారా లోకేష్ ఇస్తున్న ప్రజెంటేషన్‌తో పెద్ద ఎత్తున పెట్టుకబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందు కొస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గాజుల ఆదెన్న, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఇతర ఎమ్మెల్యేలు టిడిపి నాయకులు

సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్న డిజిపి ద్వారకా తిరుమల రావు

పుట్టపర్తి రూరల్ జనవరి 21 ప్రభాతవార్త : సత్యసాయి మహా సమాధిని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు దర్శించుకున్నారు. మంగళవారం సాయంత్రం మూడు గంటలకు డీజీపీ ప్రశాంత్ నిలయాన్ని సందర్శించారు. శాంతిభవన్ అతిథి గృహం వద్ద డీజీపీకి అనంతపురం ఎస్పీ శ్రీనివాసులు, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్, డిఎస్పి విజయ్ కుమార్, ట్రస్టు సభ్యులు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి డీజీపీకి పుష్పగుచ్చం బహూకరించారు. అనంతరం సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. అంతకుముందు పట్టణంలోని పోలీస్ గెస్ట్ హౌస్ కు చేరుకున్న డిజిపి కి రేంజ్ డిఐజి ఎస్పీ, ఏఎస్పీలు స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు. అలాగే జిల్లా ఆర్టీసీ రవాణా శాఖ అధికారి మధు సూదన్ మర్యాదపూర్వకంగా డిఐజి ని కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహా సమాధికి నమస్కరిస్తున్న డిజిపి.

లిఖాత తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 21 ప్రభాతవార్త:

డెంగ్యూ వ్యాధి ఎక్కువవడంతో బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతూ మృత్యువుతో పోరాడి ఓడిన వాల్మీకి లిఖిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.10లక్షల చెక్కును ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టిడిపి నాయకులతో కలిసి చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ చిన్నారి ఆరోగ్యం బాగోలే దని సహాయం చేయమని స్థానిక నాయకులతో కలిసి లిఖిత తల్లిదండ్రులు ఆపన్న హస్తం అందించాలని కోరగా తాము సహాయం చేసామని అప్పటికి ఇంకా ఎక్కువ డబ్బులు అవసరం అవడంతో ముఖ్యమ ంత్రి చంద్రబాబు నాయుడు రాయదుర్గం నియో జకవర్గంలోని నేమకల్లు గ్రా మానికి వచ్చిన సందర్భంగా తల్లిదండ్రులను ముఖ్య మంత్రి వద్దకు తీసుకెళ్లి విషయం చెప్పగా వెను వెంటనే